**జోరున కురుస్తున్న వర్షంలో రయ్యిమని దూసుకొస్తున్న స్కూటర్ ని గమనించి కంగారుగా అరిచారు దుకాణాల చూరుల కింద తలదాచుకున్న జనం.**

**"మాస్టారూ నెమ్మది అలా పక్క కెళ్ళకండి. డ్రైనేజీ ఉందక్కడ. కేకలు పెడుతూ హెచ్చరించారు రామారావు స్కూటర్ వేగం గమనించి.**

స్కూటర్ మీదున్న రామారావు కాబోయే భార్యని వెనక ఊహించుకుంటూ "ఎలా ఉంది భారతీ, నా డ్రైవింగ్ జెట్ విమానంలా లేదూ?" అని ప్రశ్నించాడు వెనక్కి తిరిగిచూస్తూ.

చూస్తున్న జనం వాళ్ళల్లో వాళ్ళు తికమకగా ఇదేవిటీ ఈయన వెనక ఎవరూ లేరు. మాట్లాడుతూ స్కూటర్ డ్రైవ్ చేస్తున్నాడు అనుకుంటూ రామారావుని అనుమానంగా చూశారు ఒకరిద్దరు.

"మాట్లాడవేం రతీ, ఉన్నావా వెనకాల నా స్పీడ్‌కి తట్టుకోలేక ఎక్కడన్నా పడ్డావా?" అంటూ వెనక్కి చూశాడు రామారావు.

వెనక భారతి కనిపించలేదు. అయోమయంగా ముందుకు చూసాడు రామారావు. ఎవరోకాస్త దూరంలో చేతులూపుతూ సైగలు చేస్తున్నారు.

"ఇటుసార్ స్లో" అన్నమాటలు లీలగా వినపడ్డాయి.

తేరుకునేలోపల స్కూటర్ ముందు చక్రం కిందకి ఒరిగింది.

హఠాత్తుగా రామారావు కళ్ళముందు మనుషులు మాయమై చీకటి అయిపోయింది. వింత వింత శబ్దాలు చెవికి వినిపించాయి. కళ్ళముందు ఏదో అడ్డు పడింది. చూస్తుండగానే రామారావు నడుము వరకూ నీళ్ళొచ్చాయి.

అదేమిటో తెలుసుకునేలోపు రెండు మునకలు వేశాడు. నోట్లోకి, ముక్కులోకి నల్లని పదార్థమేదో వెళ్ళింది.రామారావు తన ప్రమేయం లేకుండా రెండు గుటకలు వేశాడు తేరుకుని లేచే ప్రయత్నం చేశాడు. కాళ్ళకిందజారిపోతూ ఉన్న స్కూటర్ సీటు ఆధారంతో పైకి లేచాడు రామారావు. బాలెన్స్ చేసుకుంటూ నిలబడే ప్రయత్నం చేశాడు నిలబడ్డాడు. ఇప్పుడు నీళ్ళు గలగలా రామారావు మెడచుట్టూ ప్రవహించసాగాయి. కాస్త ఈ లోకంలో పడ్డాడు రామారావు. కళ్ళకడ్డంగా ఉన్న మురికి తుడుద్దామని చేతులు పైకి ఎత్తాడు.చేతుల్ని చుట్టుకుని పోలిథిన్ కవర్లు, ఎంగిలాకులూ, చెత్తాచెదారం ఛీ ఛీ అనిరెండు చేతులూ ఉపయోగించి ఆ చెత్త తొలగించాడు.

"అవునూ స్కూటర్ ఏదీ" అనుకున్నాడు.

స్కూటర్ రామారావు కాళ్ళకింద మురికి లో కూరుకుపోయింది. రామారావు కాళ్ళకింద సీటు మెత్తగా తగిలింది. స్కూటర్ సీటు మీద నుంచి జారిపోతున్న కాళ్ళని బేలన్స్ చేసుకుంటూ రెండుచేతుల్నీ డ్రైనేజి పక్కలకి అదిమిపెట్టి తలెత్తి చూశాడు. అప్పటికి తను పడ్డది డ్రైనేజి గోతిలో అని గమనించిన రామారావు.

రామారావు ఆ ఫోజులో సెటిలయి కళ్ళెత్తి చూశాడు తలకి సమాంతరంగా రోడ్ కనిపించింది. వర్షం దడదడా కురుస్తోంది. రోడ్లన్నీ నదుల్లా మారి ప్రవహిస్తున్నాయి. నీళ్ళన్నీ రకరకాల వస్తు సముదాయంతో రామారావు తలచుట్టూతా గోతిలోకి వచ్చేస్తున్నాయి శరవేగంతో గలగలా.

రోడ్ మధ్యలో బీట్ కానిస్టేబుల్ హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నాడు. దిమ్మ మీద గొడుగుకిందద జనాలు పాన్‌షాప్ చూరుల కింద చేరిపోయారు. ఇంకా కొంతమంది హోటల్ గుమ్మాల మీద సెటిలయిపోయారు. రోడ్ మధ్యలో సైకిళ్ళు,స్కూటర్లు నిలబడి ఉన్నాయి. నదుల మధ్య బండల్లాగా వాటి తాలూకా వోనరక్లు చూర్ల కింద చేరారు.

రామారావు తల గోతిలోంచి పైకిలేవగానే ఘొల్లున నవ్వారు చుట్టూ ఉన్న జనం.

"అదేమిటిసార్ మేము అరుస్తూండగానే వెనక చూసి బండి నడుపుతూ వచ్చి గోతిలో పడ్డారు" అని అడిగారొకరు. ఆ పక్కనే స్టాండు దగ్గర రిక్షాలాపి సీటు మీద సుఖంగా కూచున్న రిక్షా వాళ్ళు వర్షాన్ని లెక్క చేయకుండా రామారావు తలచుట్టూ చేరారు.

అందులో ఒకడు రామారావు మొహంలోకి తొంగిచూసి ముక్కు మూసుకుంటూ అన్నాడు. "అబ్బ సెడ్డోసన, గురుడు సుక్కేసుకున్నట్టున్నాడ్రా"

"అవున్రోయ్ సల్లగుందికదా వెదరు, వెచ్చగుంటదని ఓ పుల్లు కొట్టేసి బండెక్కేసుంటాడు"

"మరే మారాజు గుర్రమెక్కాడు కానీ లోయ దాటనేపోనాడు"

"ఒల్లకొరే బాబుగారికి తెల్టేది. రాకుమారుంటదికదా అనుకొనుంటాడు"

రామారావు వాళ్ళందర్నీ చూస్తూ ఏడుపు గొంతుతో అన్నాడు.

"నేను తాగలేదు. ప్లీజ్ హెల్ప్ మీ"

"స ఊరుకోండి.మామూలుగుంటే ఇంతోన ఇంతగొయ్యి కాపడవేటి, గోతిలో నడ్డాక సుక్క భూమ్మీద కంపి ఉంటది"

"ఒరేయ్ ఈయనిట్టా సూత్తూంటే ఆ మధ్య ఆయిల్‌లో మునిగిన గల్ఫ్ కొంగ గుర్తొచ్చేస్తన్నాది"

"ఛ కాదురా" అని రామారావు గడ్డాన్ని అటూ, ఇటూ తిప్పి చూస్తూ అన్నాడొకడు.

"కొబ్బరితోటలో ఒంటరిగా మొల్సిన కుండీకాయనాగున్నాడు"

రామారావు ఏడుపు గొంతుతో చెప్పాడు.

"నేను తాగిపడలేదు ప్లీజ్, పైకి తియ్యండి"

వాళ్ళల్లో జాలిగుండె కలవాడన్నాడు. "పోన్లేరా తాగుబోతయినా ఇలా ఇడిసిపెట్నేం కదా తీద్దాం పట్టండి"

"అవున్లే నీ మాటెందుక్కాదనాల.తాగుంటే రోడ్ మీదే కూకుండిపోతాడు. నేదంటే ఆ బాబే లేచెల్లిపోతాడు"

"పట్టండి" అని రామారావుని సాయంపట్టి రోడ్ మీద నిలబెట్టారు బయటకు తీసి.

రామారావు జేబులోంచి పర్స్ తీసి డబ్బు ఇవ్వబోయాడు వాళ్ళకి.

వాళ్ళు రెండడుగులు వెనక్కి వేసి చెప్పారు భయంగా.

"ఒద్దులే బాబూ,ఒకేళ మీరిచ్చినా శుభ్రం చెయ్యలేకసావాలి ఆ డబ్బుని"

రామారావు వాళ్ళకి థాంక్స్ చెప్పి వెనక్కి తిరిగాడు.వెనక నుంచి ఒకడన్నాడు.

"జాగర్త గెల్లండి బాబూ ఈసారేలవండర్ కెనాల్లో నన్నా పడితే బండి కూడా లేదీపాలి. పూర్తి గయిపోతారు." చుట్టూ ఉన్న జనం గొల్లున నవ్వారు.

రామారావు పరిగెత్తుకుంటూ వచ్చి తలుపు దబదబా బాదాడు. తలుపు తీసిందెవరో పట్టించుకోకుండా బాత్‌రూంలో దూరిపోయాడు. వళ్ళంతా ఒకటే నొప్పులు. అంతకు మించిన కంపరం. తలుపుతీసిన తల్లి ఆశ్చర్యంగా చూస్తుండిపోయింది. బాత్‌రూంలో దూరిన రామారావు గబగబా షవర్ ఆన్ చేశాడు.కుళాయిలు తిప్పేశాడు కాళ్ళకి, చేతులకి మహావేగంతో పని కల్పించి బాత్‌రూంలో ఉన్న సింథాల్, షాంపూ రిన్ సోపు, ఏరియల్ సర్ఫ్ అన్నీ వాడి స్నానం చేసేశాడు. తల రుద్దేసుకున్నాడు. బయటకు వచ్చి తల తుడుచుకున్నాడు.

నగరంలో మురికి అంతాకడుపులోనే ఉందేమో అన్న అనుమానంతో ఓ గ్లాసెడు ఉప్పునీళ్ళ తాగి మరీ డోకేసాడు. ఇంక ఓపిక లేక మంచానికి అడ్డంగా పడుకుండిపోయాడు. ఈ హడావిడి అంతా ఆశ్చర్యంగా చూస్తున్న తల్లి అడిగింది. "ఏరా డ్రైనేజి గోతిలో గానీ పడ్డావా?" ఎగాదిగా చూస్తూ అడిగింది. "అమ్మా దయచేసి ఇప్పుడేవీ అడక్కే" అని మంచం మీద ఢామ్మని వెనక్కి పడ్డాడు. రామారావు.

మర్నాడు ఉదయమే బోడిగుండుతో వంటింట్లో డైనింగ్ టేబుల్ దగ్గర ప్రత్యక్షమైన రామారావుని చూసి మండిపడ్డాడు తండ్రి.



# గుండుకథ - గుండెవ్యథ

పి. ఎస్. కాంత

"ఏవిట్రా వెధవా" నేను చచ్చాననుకున్నావా, పెళ్ళి పట్టుమని పదిరోజులు లేదు, గుండు గీకించావ్"

టేబుల్ మీద టిఫిన్ ప్లేటు పెడుతూ అంది తల్లి.

"అబ్బా ఊరుకోండి. నిన్న డ్రైనేజి గోతిలో పడ్డాడు. ఆ చిరాకుకి గుండు గీయించుకున్నాడు".

"పడితే వెధవ కాళ్ళు చేతులు ఉంచుకున్నాడెందుకు మరీ, ఏదో ఏడవండి" అని విసురుగా లేచివెళ్ళిపోయాడు ఆయన.

రెండ్రోజుల తర్వాత రామారావు తండ్రి

అరుస్తూ వచ్చాడు ఇంట్లోకి.

"ఏడే నీ పుత్రరత్నం, అసలే మనుకుంటున్నాడు, బతకాలనుందా, చావాలనుందా వాడికి"

వంటిట్లోంచి వచ్చింది రామారావు తల్లి. కొడుకుని సమర్థిస్తూ అంది" అబ్బ ఎందుకండీ పెళ్ళవబోతున్న వాణ్ని పట్టుకుని చావులూ, బతుకులూ తిడతారు.

రామారావు తండ్రి కేకలు వినపడి కూడా బయటకు రాలేదు. "ఏవిటా ఈ గాడిద రెండు సార్లు ఆసుపత్రిలో చేరి స్టమక్ వాష్ చేయించుకున్నాట్ట. కాంపౌండర్ చెప్పాడు"

"ఏమిటీ" అంది ఆవిడ ఆశ్చర్యపోతూ.

"పెళ్ళయేదాకా ఇలాంటి వెధవవేషాలు వెయ్యవద్దని చెప్పు నీ పుత్రరత్నానికి లేకపోతే ఊళ్ళో డ్రైనేజీ లన్నింటిలోనూ ముంచేస్తాను వెధవని"

విసురుగా కండువా దులిపి భుజంమీద వేసుకుని బయటకు వెళ్ళిపోయాడు ఆయన.

"రామూ" అని పిలుస్తూ రామారావు తల్లి ఇల్లంతా వెతుకుతూ పెరటి వరండా వైపు వచ్చింది.

అక్కడ రామారావు మడతమంచం వాల్చుకుని పడుకుని ఉన్నాడు. అతని పక్కనున్న ఉప్పు డబ్బా చూసి ఆశ్చర్యంగా అడిగింది ఆవిడ.

"ఏమిట్రా ఇది"

రామారావు తలెత్తి చూసి చేత్తో సంజ్ఞలు చేశాడు. దోకడానికి అన్నట్టు.

"నాన్నగారి కేకలు విన్నావా" అడిగింది ఆవిడ.


బుర్ర ఊపాడు రామారావు విన్నాను అన్నట్టు

"స్టమక్ వాష్ చేయించావు కదురా, మళ్ళీ ఇదేం చాదస్తం" అందావిడ.

రామారావు నీరసంగా తలెత్తి చూస్తూ అన్నాడు.

"అమ్మా, వద్దే, ఏవీ అడక్కు నన్ను, ఆ వెధవ గోతిలో పడ్డప్పట్నుంచి నగరంలో మురికంతా నా పొట్టలోనే ఉన్న ఫీలింగ్, అందుకనే ఇలా" అని సంజ్ఞ చేశాడు రామారావు.

'ఓరి నవీ వెర్రి తగ్గలెయ్యా, ఇలా అయితే



కవితా! మీక్లాస్‌లో ఫస్టు ఎవరమ్మా?
నేనే డాడీ
మొన్న ప్రోగ్రెస్ రిపోర్టులో నూటికి ఇరవై మార్కులు రాలేదు నువ్వు ఫస్ట్ రావడం ఏంటీ!?
నేను ఫ్రంట్‌లో ఫస్ట్‌న కూర్చుంటాడాడీ!'

బంగారు గీతారాణి
7వ తరగతి, గట్టపల్లి

చచ్చిపోతావురా' ఈ బాధ భరించే కన్నా మరణమే మేలు" అన్నాడు రామారావు. రామారావు గుండుకేసి పరిశీలనగా చూసి అడిగింది తల్లి. "అదేవిట్రా గుండు మీద ఒక పోచన్నాలేదు. రోజూ గీకేస్తున్నావా"

అవునని తల ఊపాడు రామారావు.

ఇలా అయితే నీ పెళ్ళాం ఏవనుకుంటుందిరా, కనీసం పెళ్ళినాటి కన్నా నాలుగు పోచలు లేకపోతే బావుండదేమో".

మురికితో అట్టకట్టుకుపోయిన ఆనాటి జుట్టు గుర్తొచ్చి ఒళ్ళు వణికింది రామారావుకి.

"పోన్లేవే జుట్టు చూసి చేసుకునే పిల్ల నాకక్కర లేదు. ఇలా అయితే రోజూ శుభ్రంగా స్నానం చెయ్యచ్చు" అన్నాడు రామారావు గుండు తడుముకుంటూ.

★ ★ ★ ★

పెళ్ళి పందిట్లో అందరూ హడావిడిగా తిరుగుతున్నారు. పెళ్ళికూతురు భారతిని తీసుకువచ్చి పీటల మీద కూర్చోపెట్టారు. తెర తీయడం అయింది. కళ్ళెత్తి చూసింది భారతి. రామారావు గుండు చూసి మొదట నిర్ఘాంతపోయి తరువాత వస్తున్న నవ్వుని బలవంతంగా ఆపుకుంది. రామారావు కొరకొరా చూశాడు.

తలంబ్రాల సమయం వచ్చింది. భారతి చేతిలో తలంబ్రాలు రామారావు గుండు మీద పోసింది. ఎంత మెల్లగా పోసిందో అంతజెట్ స్పీడ్‌లో జారి కిందపడ్డాయి.

వాసంతి పకపకా నవ్వుతూ అంది.

భార్య: ఎన్నాళ్ళకు కొత్తచీర కొన్నారండీ, ఇదేదో మొన్నటి పండుగకు కొనిస్తే బాగుండేది కదా?
భర్త: అవుననుకో, కానీ అప్పటికీ నీపెట్టె అడుగున ఉన్నడబ్బు 60 రూపాయలు కూడా లేదు మరి.
భార్య: ఆ....?

సి. శ్యామల
పి.ఆర్.టి. స్ట్రీట్, ధర్మవరం.



"పొయ్యవే అక్కా, బావగారి గుండు మీద నుంచి తలంబ్రాలు జలపాతంగా దూకుతున్నాయి."

రామారావు కోపంతో తలంబ్రాలు పొయ్యనే లేదు. కోపంతో అలా పట్టుకునే కూచున్నాడు.

★ ★ ★

పెళ్ళయిన వారానికి భారతి తమ్ముడు వీడియో కాసెట్ తెచ్చి పిలిచాడు.

"రండి బావగారూ మీ పెళ్ళి కాసెట్ వచ్చింది."

"ప్రత్యేకంగా రామారావుని కూచోపెట్టి వీడియో ఆన్ చేశాడు.

రామారావు గుండు నుంచి జారుతున్న తలంబ్రాలు క్లోజప్‌లో కనిపించాయి.

పళ్ళు పటపట కొరుకుతూ భారతి అందించిన పళ్ళెంలోని చేగోడీలు కటకట లాడించాడు రామారావు. తర్వాత తల్లి కోడలితో చెప్తున్న మాటలు చెవినపడ్డాయి రామారావుకి

'ఓరే వర్షంలో జాగ్రత్తగా వెళ్ళరా అని చెప్తునే ఉన్నానమ్మా, నువ్వు ఓల్డ్ అయిపోయావు. నేను యంగ్ ఈ వర్షంలో బండిమీద నుంచి వెళ్తుంటే ఎంత మజాగా ఉంటుంది అంటూ..."

తల్లి ఇంకా ఏం చెప్తుందో అని రామారావు హడావుడిగా "భారతీ ఆల్బం ఎక్కడ పెట్టావు, నా ఫ్రెండ్‌కి చూపించాలి త్వరగారా" అంటూ పిలిచాడు.

భారతి వచ్చి ఆల్బం అందించింది. వెనక్కి తిరిగి రామారావుతో ఈ ఫోటో మర్చిపోయారు. అని పిలిచి అందించింది ఫోటోని. ఆ ఫోటోలో రామారావు బోడి గుండుమీద నుంచి భారతి పోసిన ముత్యాల తలంబ్రాలు జలజలా రాలుతున్నాయి. భారతి ఎదురుగా పళ్ళు బిగించి, కళ్ళు చిట్లిస్తూ చేతిలో తలంబ్రాల్ని ఒళ్ళో ఉంచుకుని కూచున్న రామారావుకు మళ్ళీ ఫ్లాష్ బ్యాక్ గుర్తొచ్చి డ్రైనేజ్ అంతా పొట్టలోనే చేరిన ఫీలింగ్‌తో వాక్ అన్నాడు.

ఎవరూ ఆ శబ్దాలు చేస్తున్నది కోడలు పిల్లా అప్పుడే శుభవార్త చెవిన వేస్తుందా ఏమిటీ అంటూ ఆత్రంగా పరిగెత్తుకొచ్చింది రామారావు తల్లి.

★